క్లుప్తంగా

నేడు ఫరీదుపేటలో విద్యుత్ కోత

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఫరీదుపేటలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వెలమలను బీసీ-ఏలో చేర్చాలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వ్యవసాయ, వలస కూలీల ఆధారిత కుటుంబాలైన వెలమలను బీసీ-ఏ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వైద్యసేవలు భేష్



వైద్య శిబిరంలో ఆర్డీవో శాంతి

గార: మండలంలోని వాడాడ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం సేవలు బాగున్నాయని ఆర్డీవో బి.శాంతి ప్రశంసించారు. ఈ సందర్భంగా బీపీ వంటి పరీక్షలు నిర్వహించారు. 82 మందికి వైద్యసేవలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ సుంకాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ



నడిమివలసలో విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఎంపీపీ మీసాల సత్యవతి, వైఎస్సార్‌సీపీ మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి అన్నారు. శనివారం నడిమివలస రైతుభరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, అగ్రికల్చర్ అసిస్టెంట్ కుమరాపు సుగుణాకరరావు పాల్గొన్నారు.

అందరికీ పథకాలు అందాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో విజయవంతంగా నిర్వహించాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పొన్నాడలో సచివాలయ సిబ్బందితో శనివారం సమీక్ష నిర్వహించారు. చిలకపాలెంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు సమీక్షించారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. సాంకేతిక లోపాలు ఉంటే సరిదిద్దాలని సూచించారు. సర్పంచ్ నేతింటి యమున పాల్గొన్నారు.


అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఈ సీతంనాయుడు

జి.సిగడాం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భాగంగా మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ ఎస్.సీతంనాయుడు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనులు పూర్తి చేసిఏ వాటికి బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో ఏఈఈ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు



శనీశ్వరునికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని గుడివీధి ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో శనిత్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖర శర్మల ఆధ్వర్యంలో భక్తులు శనీశ్వరునికి నువ్వులు, నూనె, కొబ్బరికాయలు, అరటి పళ్లతో పూజలు, అభిషేకాలు చేశారు. ఉమారుద్రునికి పాలాభిషేకాలు నిర్వహించారు. నక్క వీధిలో ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలో శనిత్రయోదశి సందర్భంగా తైలాభిషేకాలు నిర్వహించారు. అర్చకులు బి.అశ్వనీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వంశధార అతిథిగృహం వద్ద ధ్రువపత్రాలు అందిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బావాజీతోట సచివాలయం పరిధిలో సర్టిఫికెట్లు అందిస్తున్న కమిషనర్ ఓబులేసు



గార: మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్

జగనన్న సురక్షతో సత్వర సేవలు

రణస్థలం:

అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం కోటపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని అల్లివలసలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనం ఉండాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరమే 11 సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. సర్వీస్ చార్జీ లేకుండా ఉచితంగానే ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, ఈవోపీఆర్డీ ప్రభాకర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెద రామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, బడి రాంబాబు, అల్లివలస సర్పంచ్ చీకటి యర్రమ్మ, నాయకులు చీకటి యర్రయ్య, మైలపల్లి వెంకటేష్, పండువాడు, పాట్టివాడు పాల్గొన్నారు.



లావేరు: లోపెంట సచివాలయం వద్ద ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: ప్రజలుకు మరింత మేలు చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్‌మోహనరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం అదపాక, లోపెంట సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమాబాల, తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్ కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వి.విశ్వేశ్వరరావు, డీటీ మూర్తి, ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, కార్యదర్శి జి.శ్రీనివాసరావు, అదపాక సర్పంచ్ గొర్లె శశికళ, ఎంపీటీసీ గంట్యాడ సత్యం, నాయకులు అలుపున నారాయణరెడ్డి, నాయని పైడిరెడ్డి, గొర్లె ప్రభాకర్, కిల్లారి మధు, నడిమింటి సునీల్, దొండపాటి శివ, కిల్లారి తవిటినాయుడు, మీసాల వెంకటప్పలనాయుడు, మేడబోయిన శ్రీనివాసరావు, కిల్లారి పైడినాయుడు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు సేవా రక్ష లాంటిదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం నైరా , గార మండలం వాడాడలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీరు, సచివాలయ సిబ్బంది చేసిన సర్వే ద్వారా అవసరమైన వారికి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్పదివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, బొబ్బాది చంద్రమౌళి, ఓటుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నగరంలోని బలగ, బావాజీతోట, శాంతినగర్‌కాలనీ, హడ్కో కాలనీ తదితర సచివాలయాల పరిధిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, ఆదాయ, మరణ, వివాహ, ఫ్యామిలీమెంబర్, మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, కొత్తరేషన్‌కార్డు, కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఉచితంగా అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చల్ల ఓబులేసు, హెల్త్ ఆఫీసర్ వెంకటరావు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, ఎండ రమేష్, ఏసీపీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గార: అర్హులందరికీ పథకాలు అందాలన్న సంకల్పంతోనే జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని జెడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్ తెలిపారు. శనివారం ఎంపీపీ గొండు రఘురాం అధ్యక్షతన వాడాడ, బూరవెల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బి.శాంతి మాట్లాడుతూ 1బీ, జనన, మరణ, కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలు ఉచితంగా పొందవచ్చన్నారు. ఎంపీపీ గొండు రఘురామ్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, రాజకీయ తారతమ్యాలు లేకుండా పథకాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, సర్పంచ్ సుంకాన సురేష్, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, ఏఓ పద్మావతి పాల్గొన్నారు.



రణస్థలం: అల్లివలసలో జగనన్న సురక్ష హెల్ప్ డెస్క్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: నైరాలో రైతుకు పట్టా అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

రేపటి నుంచి 'జగనన్న సురక్ష'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: మండలంలో ఈ నెల 3 నుంచి 27 వరకు జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 3న ఆనందపురం, వాంద్రంగి, 5న టిడివలస, పాలఖండ్యాం, 7న మెట్టవలస, దేవరవలస, 11న పెంట, సీతంపేట, 13న డీఆర్‌వలస, పున్నాం, 15న బాతువ, గెడ్డ కంచరాం, 18న జాడ, జగన్నాథవలస, 20న సేతు భీమవరం, ఎందువ, 22న వెలగాడ, నిద్దాం, 25న సంతవురిటి, నడిమివలస, 27న జి.సిగడాం సచివాలయాల వద్ద శిబిరాలు నిర్వహించి అర్హులందరికీ ధ్రువపత్రాలు అందజేస్తామని వివరించారు. సమావేశంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, రామకృష్ణ, రామ్మోహనరావు, సర్పంచులు ముద్దాడ గౌరీ, మహదాస్యం నారాయణరావు, పంచాయతీ కార్యదర్శులు కూనబిల్లి కోటిబాబు, సాహు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



యంత్రం ద్వారా వెద సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జి.సిగడాం : ఆధునిక పద్ధతిలో వెద సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ బి.లక్ష్మినరసింహమూర్తి అన్నారు. శనివారం సంతవురిటిలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చందనాల రామకృష్ణ రంగారావు వ్యవసాయ క్షేత్రంలో యంత్రంతో వెదసాగు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యంత్రాలను అందుబాటులో ఉంచామని, అవసరమైన వారు 9985542547 నంబరును సంప్రందిచాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త ఆకిరి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా సర్టిఫికెట్ల జారీ

మెళియాపుట్టి: సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత వ్యాధి)తో బాధపడుతున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 వేలు పింఛన్ అందిస్తున్నాయని మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గ్రీష్మ అన్నారు. మండలంలోని ఇల్లాయిపురం విలేజ్ హెల్త్ క్లినిక్‌లో కేరాసింగి గ్రామ పంచాయతీకి చెందిన కంది లతీష్, చింతాడ దీక్షితకు వ్యాధి నిర్ధారణ చేసి శనివారం సర్టిఫికెట్లను అందజేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్నవారికి ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామని, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ నెల పదో తేదీ నాటికి వారి ఖాతాల్లో రూ.10వేలు జమ అవుతాయన్నారు. సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్, ఏఎన్ఎంలు నీలవేణి, సంతోషి, సూపర్‌వైజర్లు నాగభూషణరావు, హేమలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది..

కొత్తూరు: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్నవారికి వైద్య ఖర్చుల నిమిత్తం నెలకు రూ.10 వేల పింఛన్ అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు అన్నారు. మండలంలోని కురిగాం పీహెచ్‌సీలో శనివారం జాతీయ సికిల్ సెల్ ఎనిమీయా వ్యాధి నివారణ కార్యక్రమాన్ని వైద్యాధికారి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు.

• వైద్యులకు వందనం



ఆర్ట్స్ కళాశాల మైదానంలో డాక్టర్స్ డే నిర్వహిస్తున్న స్టార్‌వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని వైద్యులను పలు సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. దశాబ్దాలుగా వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మానసికంగా ప్రశాంతంగా ఉంటే వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం అర్బన్



డాక్టర్ తమ్మినేని వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న జేసీఐ ఫౌండర్ జామి భీమశంకరరావు



డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావును సన్మానిస్తున్న మారుతీ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు



డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

గడపగడపలో సంక్షేమ కాంతులు

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: అర్హత కలిగిన ప్రతి ఇంటికీ పథకాలు అందడంతో లబ్ధిదారుల ఇంటా సంక్షేమ కాంతులు పూస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరం గ్రామ సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకు – మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను బుక్‌లెట్‌ను చదివి వినిపించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీలకు అతీతంగా పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్ సీపీ మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, పిల్ల ఆనందరావు పాత్రుడు, రెడ్డి విశ్వేశ్వరరావు, చినరామినాయుడు, ఎంపీటీసీలు ఆకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, నాయకులు అల్లంపల్లి బాషా, నారాయణప్పారావు, దాట్ల సురేష్, పిప్పళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రామచంద్రాపురంలో 'వైఎస్సార్ కంటి వెలుగు'



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గార: రామచంద్రాపురం వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో శనివారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఆఫ్తాలమిక్ వైద్యాధికారి రామచంద్రరావు 62 మంది కళ్లను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి మౌనిక, భూలోకమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో వెంకన్న



అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: చిన్నబజారులోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామివారిని తులసిమాలలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

రోగులకు బాధ్యతగా సేవలు అందించండి



సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్ఓ మీనాక్షి

నరసన్నపేట: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు బాధ్యతగా సేవలు అందించాలని, వెల్‌నెస్ కేంద్రాల్లో విధిగా సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ బి. మీనాక్షి అన్నారు. శనివారం ఆమె నరసన్నపేట టౌన్‌లోని పెద్దపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని, సబ్ సెంటర్‌ను శనివారం పరిశీలించారు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో అశ్రద్ధ వద్దని సూచించారు. సమయం ప్రకారం ఇమ్యూనైజేషన్ టీకాలు పిల్లలకు అందివ్వాలన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. వర్షాలు పడుతుండటంతో జ్వరాల తీవ్రత పెరుగుతుందని, సిబ్బంది తరచూ తనిఖీలు చేపట్టి రోగులకు అండగా ఉండాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాకివలస పీహెచ్‌సీ వైద్యుడు దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గురుపౌర్ణమి మహోత్సవాలు

అరసవల్లి: అరసవల్లిలో నూతనంగా నిర్మించిన షిర్డీ సాయిబాబా తత్వ ప్రచార మందిరంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు తొలి గురుపూర్ణిమ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు కాకడ హారతి ప్రారంభమవుతుందని, సాయంత్రం 4 గంటలకు కోటి లిఖిత నామ జపం పుస్తకాలతో తిరువీధి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం గురుపూర్ణమి సందర్భంగా సామూహిక సాయి సత్యవ్రతాలు, దేవతా వృక్షాలు నాటే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

3న ప్రశాంతినగర్‌లో..

అరసవల్లి: సమర్థ సద్గురు సాయినాధుని గురుపౌర్ణమి మహోత్సవాలు స్థానిక ప్రశాంతినగర్ కాలనీ షిర్డీసాయి ఆలయంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నట్లు సేవాసంఘ కమిటీ సభ్యులు ఒక ప్కటనలో తెలిపారు. కాకడ హారతితో ప్రారంభమై చందనాభిషేకం, సామూహిక గురుచరిత్ర పారాయణ, అన్నసమారాధన, పల్లకి సేవ తిరువీధి, శేజారతితో ఉత్సవాలు ముగుస్తాయని షిర్డీసాయి సేవా సంఘ ప్రతినిధులు తెలిపారు.

ఆహారాన్ని వృథా చేయవద్దు



పేదలకు ఆహారం అందిస్తున్న న్యూ బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: రెస్టారెంట్లు, వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని వృథాగా పడేయకుండా తమకు ఫోన్ చేస్తే వచ్చి తీసుకువెళ్లి అనాథలకు, ఆకలితో అలమటించేవారికి అందజేస్తామని న్యూ బ్లడ్ బ్యాంకు మేనేజర్ డాక్టర్ టి.మణికంఠ అన్నారు. నగరంలోని లెప్రసీ కాలనీ, వైఎస్సార్ కూడలి, పాతబ్రిడ్జి, కొత్త బ్రిడ్జి, అరసవల్లి కూడలి వద్ద శనివారం నిరుపేదలకు ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా సుప్రజ రౌతు మాట్లాడుతూ ఆహారం మిగిలి పోతే 8790944902 నంబర్‌కు సంప్రదించాలని సుప్రజ రౌతు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో న్యూ శ్రీకాకుళ బ్లడ్ బ్యాంకు సభ్యులు నంది ఉమా శంకర్, కె. శివ, జిల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాడ సాయి, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి ప్రెసిడెంట్ సిల్లా. రమేష్, సభ్యులు పాడుగు చరణ్, రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.